WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలను పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
గురువారం 3 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం



# గాలివాన బీభత్సం

- ఉమ్మడి వరంగల్‌లోని పలు మండలాల్లో వర్షం
- విరిగి పడిన విద్యుత్ స్తంభాలు, కూలిన చెట్లు
- ఎగిరిపోయిన ఇండ్ల పైకప్పులు.. నేలవాలిన వరిపంట



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులతో పాటు వేగంగా వీచిన గాలులకు విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడగా, పలుచోట్ల వరి తదితర పంటలు నేలవాలాయి. పలు గ్రామాలు విద్యుత్ లేక అంధకారంలో ఉన్నాయి. వరంగల్ నగరంలోని పలు ప్రాంతంలో వర్షం దంచికొట్టింది. భారీగా వీచిన గాలులకు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని బొల్లోనిపల్లె నుంచి రంగాపురం వెళ్లే ప్రధాన రహదారిపై చెట్టు కూలింది. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి గ్రామాల్లో స్తంభాలు నేలకూలడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. -మిగతా2లో

# బతుకమ్మ వైభవం ఆడబిడ్డల సంబురం..

- ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ
- ఆటాపాటలతో ఆడబిడ్డల సంబురం
- ఉమ్మడి జిల్లా అంతటా అట్టహాసంగా వేడుక
- ఉయ్యాల పాటలతో మార్మోగిన ప్రధాన కూడళ్లు, ఆలయాలు



తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లన్నీ పూదోటలయ్యాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడబిడ్డలు ఆడిపాడగా ఊరూవాడన సంబురం అంబరాన్నంటింది. తొలిరోజు బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వైభవంగా జరుగగా చిన్న,పెద్దా, అంతా కలిసి ఉయ్యాల పాటలతో హోరెత్తించారు. పట్టణాలు, జిల్లాకేంద్రాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో ప్రధానకూడళ్లు, ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. ఎప్పటిలాగే హనుమకొండలోని వేయిస్తంభాల ఆలయం ఆడబిడ్డలతో కోలాహలంగా మారింది. చాలాచోట్ల వర్షం కురిసినా వానలోనూ సంతోషంగా ఆడిపాడారు. అలాగే యువతులు, చిన్నారులు తాము అలంకరించిన బతుకమ్మలతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఆ తర్వాత వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు.

# అట్టహాసంగా తాళ్లూరి గంగాధర్ జన్మదిన వేడుకలు.....

డోర్నకల్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి).....



మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామ శివారులో ఉన్న స్వర్గీయ తాళ్లూరు బాబు విగ్రహం వద్ద తాళ్లూరు బాబు తనయుడు గంగాధర్ పుట్టిన రోజు వేడుకలను అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ములకలపల్లి సంకీసా తోడేళ్ళగూడెం చిలుకోడు గ్రామాలలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.తమ అభిమాన నాయకుడు తాళ్లూరి గంగాధర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.తాళ్లూరి రామయ్య, తాళ్లూరి హనుమ,శ్రీలం శ్రీనివాస్,ఎడమ కంటి రవి, మాజీ సర్పంచ్ రాంప్రసాద్, వంకలపాటి రామారావు, పిట్టల సురేష్, వెంకట్, సురేష్, శెట్టి హరేందర్,దబ్బా శ్రీనివాస్,పులి రాజు, పాష,సంపత్, వంశీ, జాని,శ్రీధర్, డిటిపి మహేష్, అనంతుల ఉపేందర్ గౌడ్, బత్తుల రాజు, మిర్యాల వీరన్న, అవనిగంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి:** మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతు న్నామని అన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధం గా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు. స్వాతంత్ర ఉద్యమం లో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. అనంతరం మహాత్మ గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహాత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి. సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం

-మొదటి పేజి తరువాయి

వరి, పత్తి, కురగాయల పంటలు దెబ్బతిన్నాయి. మండంలోని చిన్నపెండ్యాల, నష్కల్, రాజవరం, పల్లగుట్టతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురవడంతో పత్తి, మక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే ములుగు జిల్లా కేంద్రంతో పాటు ములుగు మండలంలోని పలు గ్రామాల్లో వర్షం కురిసింది. మల్లంపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలోని చెట్టుపై పిడుగుపడి చెట్టు చీలిపోయింది. పాఠశాలకు దసరా సెలవులు కావడంతో పెను ప్రమాదం తప్పింది. అలాగే మంగపేట మండలంలోని పలు గ్రామాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడగా, పలువురి ఇండ్లపై రేకులు ఎగిరిపోయాయి. మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో ఉన్న సుమారు 100 ఏళ్ల నాటి భారీ చింత చెట్టు నేలకూలింది. బోరునర్సాపురం-చెరుపల్లి రోడ్డుపై చెట్లు విరిగి పడ్డాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట- వెంకటాపూర్ రహదారిలో చెట్లు కూలడంతో గంట పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. హనుమకొండ జిల్లా శాయంపేట, ఆత్మకూరు మండలాలతో పాటు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలకొట్టు వద్ద చెట్టు విరిగి 11 కేవీ విద్యుత్ లైన్‌పై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అలాగే ముల్కలపల్లి వద్ద విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. అలాగే నర్సింహులపేట, నెల్లికుదురు, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాల్లోని పలు గ్రామాల్లో సైతం భారీ వర్షం కురిసింది.

## రుణమాఫీపై రాద్ధాంతం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**కమాన్ పూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ పై బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ మాజీ ఎంపీపీ కోలేటి మారుతీలు ఆరోపించారు. బుధవారం కమాన్ పూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మరియు మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు కొరుగంటి చందర్ దాసరి మనోహర్ రెడ్డిలు కలెక్టరేట్కు వెళ్లి సమర్పించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రైతులను ఏనాడు పట్టించుకోలేదని రుణమాఫీ చేస్తానని కేసీఆర్ చెప్పి దశలవారీగా తూతూ మంత్రంగా చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని దీంతో బిఆర్ఎస్ వారికి మింగుడు పడక లేని ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నాయని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం ఆ ని స్పష్టం చేశారు. రుణమాఫీ క్రెడిట్ అంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి దంచడంతో టిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడక కాంగ్రెస్ ప్రభుత్వం పై లేని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మల్యాల రాంచరణ్ గౌడ్ గాండ్ల మోహన్ బొల్లంపల్లి తిరుపతి గౌడ్ ఆకుల ఓదెలు ఖద్గం రవీందర్

# స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించిన గాంధీ మహాత్ముడు

**కమాన్ పూర్ :** స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర వహించిన వారిలో గాంధీ మహాత్ముడు ఒకరని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి మల్యాల రామ్ చంద్రంగౌడ్ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో గాంధీ మహాత్ముని జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అహింస శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటన్ పాలనను ముగించారు అని పేర్కొన్నారు భారతదేశ చరిత్రలో ఇది అరుదైన ఘట్టం అని అన్నారు ప్రపంచవ్యాప్తంగా గాంధీ చెప్పిన శాంతి న్యాయం సమానత్వం అనే ఉద్యమాలను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల మోహన్ బొల్లంపల్లి తిరుపతి గౌడ్ కటకం రవీందర్ ఆకుల ఓదెలు షీలారపు మల్లయ్య కుక్క రవి అరిసె ఎల్లయ్య పిడుగు నరసయ్య పిడుగు శంకర్ తూండ్ల కనకయ్య బాద్రాభిషేకం ఇనగంటి పాపారావు చింతపండు మధు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల తహసీల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో కిరణ్ గోస్కుల రజిత చిరంజీవి కట్ట కుమార్ అలాగే ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ ఓ భాస్కర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మహత్మ గాంధీ జయంతి వేడుకలు

**మంథని :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో గల మహత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ఈ సందర్భంగా నాయకులు ఆయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి,ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ తదితరులు మాట్లాడుతు బ్రిటిష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో భారతదేశానికి వ్యాపారానికి వచ్చి ఈ దేశాన్ని హస్తగతం చేసుకొని ప్రజలను బానిసలుగా చేసి పరిపాలన కొనసాగిస్తున్న క్రమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా గాంధీజీ ఎన్నో స్వతంత్ర పోరాటాలు నిర్మించారనీ కొనియాడారు. ఈ దేశ స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహ దీక్షలు సహాయ నిరాకరణ ఉద్యమాన్నిచే చేపట్టి దేశ ప్రజలందరి ఏకతాటికి తీసుకువచ్చి ఈ దేశం నుండి బ్రిటిష్ మూకల్ని తరిమి కొట్టడంలో ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి మహాత్మా గాంధీ జి అని అన్నారు. అహింస ద్వారా ప్రపంచం శాంతి కోసం గాంధీ మహాత్ముడు ఎంతగానో కృషి చేశారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎంతగానో కలలుకన్నారని, ఆయన కలలను 73 ,74 సవరణల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్వరాజ్యాన్ని సహకారం చేసిందన్నారు.మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు శాంతిని నెలకొల్పడానికి కృషి చేస్తున్నారని గాంధీ ఆశయ సాధనలో ముందుకు నడిపిస్తు మంథని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాఉన్నారన్నారు.



ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ హాస్టల్ కు ఎంపికైన దామెర విద్యార్థులు

-సత్తా చాటిన గ్రామీణ పేద విద్యార్థులు




దామెర, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):

ఇటీవల హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ప్రాంతీయ స్పోర్ట్స్ హాస్టల్ ఎంపిక పోటీలలో హనుమకొండ జిల్లా దామెర మండల ప్రాథమిక పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. పి.రమ్య 5వ తరగతి మరియు బి.నిఖిల్ 4వ తరగతి పాల్గొని అత్యుత్తమ క్రీడా ప్రతిభను చాటి ఎంపికైనట్లు దామెర ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మల్యాల దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్ (హై స్కూల్) సబితా దేవి (ప్రాథమిక పాఠశాల) సహనలత, కవిత, మాధవి తదితర ఉపాధ్యాయ బృందం క్రీడా వసతి గృహానికి ఎంపికైన రమ్య, నిఖిల్ మరియు ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్ లను అభినందించారు.ద

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ఇనుగుర్తి అక్టోబర్ 02(ప్రజా జ్యోతి):



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ,వివిధ పార్టీ కార్యాలయాల్లో మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 155వ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,చిన్నాలకట్టయ్య,కొట్టం మహేందర్,తమ్ముడు పెల్లి కుమార్,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,బొబ్బిలి మహేందర్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్,పప్పుల వెంకన్న,కూటి కంటి మధు,గండు నాగన్న,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మరియు పలు పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు

-స్థానిక ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం

-మహనీయుల ఆశయాలు కొనసాగిస్తాం- మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి.

-ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి, నల్ల నరసింహులు జయంతి వేడుకలు.

-ఘనంగా మహాత్మా గాంధీ 155 వ జయంతి, వేడుకలు.

రాయపర్తి మండలం అక్టోబర్ 2 ప్రజా జ్యోతి.



రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోసత్య అహింసాలే ఆయుధాలుగా, సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రబోధించిన మన జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడీ చత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి దేశానికి చేసిన సేవలను స్మరించుకొనీ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహిన కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు "ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ప్రజా ఉద్యమాన్ని నడిపిన వీర యోధుడునల్లా నరసింహులు 96 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా,జయంతి వేడుకలు నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి . భారతదేశ రెండవ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగాఆ మహనీయుడీ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా తెల్ల దొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్మ గాంధీ, ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం, ఆ మహనీయుని ఆశయాలు, కొనసాగించాలనీ పిలుపునిచ్చారు.లాల్ బహదూర్ శాస్త్రి తన జీవితాన్ని దేశ సైనికులు, రైతులు, ప్రజల కోసం అంకితం చేశారని జై జవాన్, జై కిసాన్ నినాదాన్ని లేవనెత్తిన శాస్త్రి . శాస్త్రి సరళత, నిజాయిత

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గంగారం అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)



గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం గ్రామంలో శ్రీ కాళోజి గ్రంథాలయంలో155వ గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు కోదండ రామాలయం ఆలయ కమిటీ డైరెక్టర్ దుర్గం ప్రభాకర్ మహాత్మా గాంధీకి పూలమాల నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని,ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ,డైరెక్టర్స్ పవన్ కళ్యాణ్,,సాగర్,దిలీప్,శ్రీను,రాజేష్,విష్ణు,మహేష్,బాలకృష్ణ మనోజ్ లక్ష్మయ్య సమ్మయ్య రామచందర్, చంద్రయ్య జయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతిలో భాగస్వాములు కండి

-దుగ్యాలరాంచందర్

టేకుమట్లఅక్టోబర్ 02 ప్రజాజ్యోతిన్యూస్



మండలంలోని కుందనపల్లిగ్రామంలో బీజేపీపార్టీమండల అధ్యక్షుడుదేశెట్టి గోపాల్ఆధ్వర్యంలో నిర్వహించినపార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమంలోముఖ్య అతిథిగాపాల్గొన్న సభ్యత్వనమోదు కార్యక్రమంమండల ఇంచార్జ్ దుగ్యాలరాంచందర్ రావు.వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ మరియులాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకుపూల మాలవేసినివాళులు అర్పించి,గాంధీజీ భారతస్వతంత్ర ఉద్యమంలో శాంతియుతంగా పోరాడిన మహానీయుడు జాతిపితమాత్మగాంధీ అనికొనియాగారు. గ్రామస్వరాజ్యం గ్రామాలఅభివృద్ధి లక్ష్యంగామోడీ నాయకత్వంలోకేంద్ర ప్రభుత్వంస్వచ్ఛ భారత్,ఉచితరేషన్, రహదారులు,వీధి దీపాలు,డ్రైనేజీల నిర్మాణం,ఉపాధిహామీ పథకం,రైతులకు ఎరువులసబ్సిడీ, మద్దతుధరరెట్టింపు, కిసాన్ సమ్మాన్ నిధి లాంటి రైతుసంక్షేమ చర్యలతోపాటుగత పదేళ్లలోదాదాపు రెట్టింపైనవిశ్వ విద్యాలయాలు, మెడికల్ కాలేజీలు, ఐఐటీ,ఐఐఎం, ఎఐఐఎంఎస్,లాంటి విద్యాసంస్థలు.అలాగే మౌళికసదుపాయాల కల్పనలోభాగంగాగత పదేళ్లలో50వేల కిలోమీటర్లజాతీయ రహదారులనిర్మాణం, 31వేలకిలోమీటర్ల నూతనరైల్వేలైన్ల నిర్మాణం,మేక్ఇన్ ఇండియాతో ఊపందుకున్న తయారీరంగం,గత పదేళ్లలోదాదాపు10 కోట్లఉద్యోగాల కల్పనతోపాటుఅన్ని రంగాల్లోఅభివృద్ధి ధ్యేయంగా2047 వరకుభారతదేశాన్ని విష్వగురువుగా నిలపడమేలక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్రమోడీ నాయకత్వాన్ని సమర్థిస్తూరైతులు ఉద్యోగులుముఖ్యంగా యువతప్రపంచంలో అతిపెద్దరాజకీయ కుటుంబమైనబీజేపీ పార్టీలోసభ్యులుగా చేరిదేశప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వనమోదు సహాఇంచార్జ్ కూర సురేందర్ రెడ్డి, కన్వీనర్ గుర్రపునాగరాజు, పొన్నంభిక్షపతి, పంజాలకుమార్,దేశెట్టి కొమురయ్య,దేశెట్టి లక్ష్మయ్య,మేకల వీరారెడ్డి,దుస్సా రాజయ్య,మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి,కూర రఘోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**-హాజరైన మున్సిపల్ చైర్మన్, కమిషనర్ .**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 2.**

తేదీ: 17/సెప్టెంబర్/2024 నుండి 02/అక్టోబర్/2024 వరకు స్వచ్ఛతా హి సేవ 2024 స్వభావు స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమముముగింపు వేడుకలను బుధవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ పారిశుధ్య పనులలో భాగంగా కార్యాలయపు పరిసరాలు శుభ్రం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ సేగ్గం వెంకటరాణి సిద్ధు మరియు మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్ మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికులు నడిచే దేవుళ్లని కొనియాడారు. మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మనవంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్త ఉంచాలని, అలాగే ఇళ్లలోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. మన ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 22 వ వార్డు కౌన్సిలర్ ముంజల రవీందర్ గారు, ఇతర కౌన్సిలర్లు మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ గారు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వై అశోక్ కుమార్ గారు, కార్యాలయపు అధికారులు మరియు సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది.

# మహాత్మా గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

**– కిసాన్ పరివార్ అధినేత యువ దళపతి భూపాల్ నాయక్**

**మరిపెడ,అక్టోబర్02 (ప్రజా జ్యోతి)**

మహాత్మగాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ అహింసా మార్గంలో నడుచుకోవాలని కిసాన్ పరివార్ అధినేత యువ దళపతి భూపాల్ నాయక్ అన్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను.అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయం. ఆత్మాభిమానం,ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు.మనకు మనమే వాటిని కాపాడుకోవాలని ఆయన చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకం.జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు గాంధీ నాయక్,సీనియర్ జర్నలిస్ట్ గిరి,భూపాల్ నాయక్ టీం మండల అధ్యక్షులు,మరిపెడ మండల ఇంచార్జులు ఏడేల్లి వెంకన్న, కారంపుడి



వెంకటేశ్వర్లు,సీరోల్ మండల ఇన్చార్జి విష్ణు నాయక్,డోర్నకల్ మండల ఇన్చార్జి రామ్మూర్తి నాయక్,చిన్నగూడూరు మండల ఇన్చార్జి శంకర్ నాయక్,కురవి మండల ఇన్చార్జి శివవర్మనాయక్,మంగిలాల్ నాయక్,రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**– ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు జినక స్వామి**

**మరిపెడ,అక్టోబర్02 (ప్రజా జ్యోతి)**

దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జినుక స్వామి డిమాండ్ చేశాడు.బుధవారం మరిపెడ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జినుక స్వామి మాట్లాడుతూ దంతాలపల్లి మండలం నినాద పురం గ్రామంలో దళితులకు చెందిన భూమిని కొందరు బీసీ కులాలకు వారు కబ్జా చేశారు. ఇట్టి స్థలంలో అక్రమంగా గుడులు, గోపురాలు కట్టడానికి సిద్ధమయ్యారన్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి విన్నవించగా కబ్జాకు గురైన స్థలాన్ని సందర్శించడానికి సంఘం నేతలు గ్రామానికి వచ్చారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీగా స్థలం వద్దకు వెళుతుండగా కొందరు బిసి కులస్తులు అడ్డు వచ్చి నానా బూతులు తిడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులపై కర్రలతో దాడి చేశారు. ఎమ్మార్పీఎస్ జెండా కిందపడేసి తొక్కే ప్రయత్నం చేశారు. దళిత ఆడవాళ్లను ఇష్టం వచ్చినట్టుగా దూషించారు.



ఎమ్మార్పీఎస్ నాయకులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ స్వామి చేశారు. లేని క్రమంలో ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని స్వామి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు మాదిగ, హనుమకొండ రంగన్న మాదిగ, సోమరపు రమేష్,జినక ఉప్పలయ్య,జినక సతీష్,బాష్పాంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర ఓవర్సీస్ నుండి శివాలయం పునర్నిర్మాణానికి విరాళం



**ఆత్మకూరు, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని పంచ ముఖ శివాలయం పునర్నిర్మాణం కోసం రుద్ర ఓవర్సీస్ సంస్థ నుండి రూ. 1,10,116/- లు విరాళం అందించారు. కామారం గ్రామానికి చెందిన రుద్ర ఓవర్సీస్ ఓనర్ మూల మానస మధుకర్ గౌడ్ ఈ మేరకు చెక్కును శివాలయం కమిటీ కి అందచేశారు. రుద్ర ఓవర్సీస్ నుండి వచ్చిన విరాళంతో కొత్త బస్టాండ్ వద్ద నంది ఏర్పాటు చేయనున్నారు. దాతలకు గ్రామస్తులు, శివాలయం కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. శివాలయం పునర్నిర్మాణంలో విరాళాలు అందించి అందరూ భాగస్వాములు కావాలని అధ్యక్షుడు వంగాల బుచ్చి రెడ్డి కోరారు.

# సంఘమిత్ర కళాశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**భూపాల్ పల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,అక్టోబర్ 2.**

ఒక్క రక్తపు బొట్టు చిందకుండా జాతీయ స్వాతంత్రోద్యమాన్ని నడిపిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీజీ అని సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఎలూగూరి హరికృష్ణ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన ప్రిన్సిపల్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా 155వ మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించడం ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరికృష్ణ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి గాంధీజీ ప్రాణాలు సైతం అర్పించారని, జైలుకు కూడా వెళ్లారని అన్నారు. శాంతి మార్గంలో ఉద్యమాన్ని నడిపి అన్ని వర్గాల ప్రజలకు స్వాతంత్ర్యం కోసం పోరాడేలా స్ఫూర్తి నింపారని. గాంధీజీ నమ్మిన సత్యం, అహింస, సత్యాగ్రహం సిద్ధాంతాలను మనమంతా ఆచరిస్తూ దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ రాజేష్, భూపాల్ రెడ్డి, ప్రవీణ్, రాజు, శేఖర్, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన పేదింటి బిడ్డ

మరిపెడ,అక్టోబర్10 (ప్రజా జ్యోతి)



చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయాడు అమ్మ కష్టపడి కూలీ పని చేసి తన ఇద్దరి కుమారులను చదివించింది, వివరాల్లోకి వెళ్తే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జరుపుల తండ గ్రామ వాసి జరుపుల వినోద్, మరిపెడ లోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల లో 10వ తరగతి వరకు చదువుకొని తర్వాత ఖమ్మంలో ఇంటర్ పూర్తి చేశాడు. టీచర్ ఉద్యోగం పట్ల ఉన్న మక్కువతో టిటిసి చేసి ప్రభుత్వ పాఠశాల లో విద్యా వాలంటీర్ గా రెండు సంవత్సరాలు కూడా పనిచేసి అమ్మకి చేదోడు వాదోడుగా నిలిచారు,ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ కి మహబూబాబాద్ లోని ప్రభుత్వ లైబ్రరీ లో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం కొలువు కొరకు ఇష్టపడి (కష్టపడి) చదివి ఇటీవల విడుదల అయిన ఫలితాల్లో జిల్లా లో 1:3 లో లిస్ట్ లో ఎస్టి కేటగిరి లో 5వ ర్యాంక్ సాధించారు, ఈ సందర్భంగా బంధువులు, గ్రామస్తులు అందరూ వారి ఆనందాన్ని వ్యక్త పరిచారు.ం

# ఇల్లంద గ్రామంలో బతుకమ్మ సంబరాలు



వర్ధన్నపేట అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభోగంగా జరిగాయి. మహిళలు తంగేడు పువ్వు గునుగు తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి గౌరమ్మ ను పసుపుతో ప్రతిష్టించి పూజలు చేసి ఇల్లంద గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో బతుకమ్మలన్నీ ఒకచోట చేర్చి, బతుకమ్మ పాటలతో సందడి చేశారు. మహిళల బతుకమ్మ ఆటపాటలతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది . మహిళలతో ఆలయం కిటకిటలాడింది....

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...ఆడిపాడిన మాజీ ఎంపిపి కళావతి



సంగెం,అక్టోబర్02(ప్రజాజ్యోతి):

రంగు రంగుల పూల లాగానే మనం కూడా కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి నడవాలని సంగెం మండల మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి అన్నారు.బుధవారం రోజున సంగెం మండల కేంద్రంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో స్థానిక మహిళలతో కలిసి ఆడిపాడారు.ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మాట్లాడుతూ..బతుకమ్మ పండుగను ఇలా మహిళలతో కలసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు

# గాదె వినిల్ జ్ఞాపకార్థం హెల్మెట్ల పంపిణీ






వరంగల్,అక్టోబర్02(ప్రజాజ్యోతి):

గాదె వినిల్ జ్ఞాపకార్థంగా అరుణ్ వాళ్ళ తమ్ముడు అయినా ఇలాంటి మరణాలు రోడ్డు ప్రమాదాలు ఎల్మెంట్ లేకుండా సంభవించకూడదని మా అన్నయ్య లాగా ఎవరు ఇలా కాకూడదని ఆయన జ్ఞాపకార్థంగా టౌన్ సిఐ నాగబాబు ఆధ్వర్యంలో రోడ్డు మీది వెళ్లే ఫ్యామిలీస్ కు హెల్మెంట్లు పంచడం జరిగింది.కచ్చితంగా హెల్మెంట్ అన్నది ప్రమాదము సంభవించకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గాదె అరుణ్ వాళ్ళ తమ్ముడు ప్రతి సంవత్సరము రోడ్డు ప్రమాదాల పైన అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జరగాలని వాళ్ళ మిత్రబృందంతో బుధవారం రోజున ఉదయం అంబేద్కర్ సర్కిల్ సెంటర్లో కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం హెల్మెట్లు పంచడం జరిగింది.దీనికి సంబంధించి ప్రయాణికులు చాలా సంతోషం వ్యక్తంపరచారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



-సంగెం మండల వ్యాప్తంగా మహాత్ముడికి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు,అధికారులు -రామచంద్రపురం గ్రామంలో పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

సంగెం,అక్టోబర్02(ప్రజాజ్యోతి):

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం రోజున సంగెం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.ప్రభుత్వ,వివిధ గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సంగెం తహసీల్దార్ కార్యాలయంలో రాజు కుమార్,ఎంపిడిఓ కార్యాలయంలో రవీందర్,గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళీర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతిపిత మహాత్ముడి జీవితం అనుసరణీయమని,ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు.గాంధీజీ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.గామ పంచాయతీ సిబ్బందికి అండగా ఉంటాం..!



మండలంలోని రామచంద్రపురం గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్బంగా గ్రామ పంచాయితీ సిబ్బందిని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు డాక్టర్ కడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాలతొ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవిందర్,పంచాయితీ కార్యదర్శి సునీత,కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్,గ్రామ ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలబడుతున్న గంధసిరి శ్రావణ్ గౌడ్

- అర్పనపల్లి ప్రభుత్వ పాఠశాలలో టై,బెల్టు,ఐడికార్డులు అందజేత.
- విద్యార్థులకు అన్నివేళలా అండగా ఉంటానన్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధసిరి శ్రావణ్ గౌడ్.

కేసముద్రం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి ):




కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ ఉచితంగా టై, బెల్టు, ఐడి కార్డులను యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధసిరి శ్రావణ్ అందజేయడంజరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం రానున్న రోజులలో తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదువుకొవాలని, తరగతి గది భవిష్యత్తులో నిన్ను ఉన్నతమైన స్థానాలలో ఉంచగలుగుతుందని, విద్యార్థులు పుస్తకాలతో పాటు సామాజిక అంశాలను కూడా నేర్చుకోవాలని, సమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క అంశంపై విద్యార్థులు పట్టు సాధించాలని, రానున్న రోజులలో విద్యార్థులు అందరూ మంచి మంచి ఉద్యోగాలు సంపాదించి వారి తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చి పెట్టాలని, విద్యార్థులకు కావలసిన అంశాలలో అన్నివేళలా నేను తోడుంటానని వారి సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# శ్రీ చైతన్య కాలేజీలపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

-విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు.

-కళాశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి.

-టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్

కేసముద్రం ,అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి ):

ఐ.ఐ.టి.విద్య పేరిట హాస్టల్ లలో ఉంటున్న విద్యార్థులకు అరకొర సౌకర్యాలు కల్పిస్తూ, సున్నం, బొద్దింకలు, దోమలు, పురుగులతో కూడిన ఆహారాన్ని పెడుతూ విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య కాలేజీల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సురేందర్ మీడియాతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉండాలనే తాపత్రయంతో తల్లిదండ్రులు తమ దగ్గర డబ్బులు లేకున్నా అప్పులు చేసి గాని లేదా ఉన్న ఆస్తులు అమ్మి గాని శ్రీ చైతన్య ,నారాయణ లాంటి కార్పొరేట్ కళాశాలలో చదివించడానికి పోటీ పడుతున్నారు .ఇది వారి బలహీనతగా భావించిన కార్పొరేట్ యాజమాన్యాలు లక్షల్లో ఫీజులు గుంజుతూ పిల్లలకు హాస్టల్లో అరకొర సౌకర్యాలు కల్పిస్తూ, సరియైన పౌష్టికాహారం అందించక పోగా సున్నం, పురుగులు,దోమలు,బొద్దింకల తో కూడిన ఆహారాన్ని అందిస్తున్నారని ఆకస్మిక తనిఖీ కి వెళ్లిన మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద తనిఖీ లో వెల్లడైందన్నారు. అసౌకర్యాల తీరు ,యాజమాన్యాల నిర్లక్ష్యం గురించి మహిళా కమిషన్ ముందు విద్యార్థులు ఏ కరువు పెట్టిన తీరు చూస్తే ఎవరైనా దిగ్భ్రాంతికి లోను కావాల్సిందే. తమ పిల్లలకి ఉజ్వల భవిష్యత్తును ఇస్తారని ఈ కార్పొరేట్ కాలేజీలను నమ్మి పంపిస్తే వారు పిల్లలకు అడ్డమైన తిండి పెట్టి వారిని రోగులుగా మారుస్తూ, వారికి అసలు భవిష్యత్తే లేకుండా చేస్తున్నార ని అన్నారు. “ఎ సౌండ్ మైండ్ -ఇన్ సౌండ్ బాడీ “అనే సూక్తిని మరిచి పిల్లల మానసిక స్థాయి తో సంబంధం లేకుండా సుమారు 15 నుంచి 18 గంటలు చదివిస్తున్నారు. ప్రజ్ఞాస్థాయిలు అందరిలో ఒకేలా ఉండవు అనే విషయం మరిచి వారిపై ఒత్తిడి పెంచడం వలన వారికి చదువు రాకపోగా డిప్రెషన్ కు గురి అవుతున్నారు. దీనివల్ల మానసిక రుగ్మతలు ఏర్పడి వాళ్ళు ఏం చేస్తున్నారో వాళ్లకే అర్థం కాకుండా పోతున్నారు. టాప్ లో ఉండే వంద మంది ని ర్యాంకర్స్ గా చూపించి మిగిలిన పదివేల మంది విద్యార్థుల నుంచి రెండు లేదా మూడు లక్షల్లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల పాలిట యమకింకరుల లాగా యాజమాన్యం ప్రవర్తిస్తుందని అన్నారు కాలేజీకిఫీజుచెల్లించడంతోనేతల్లిదండ్రుల బాధ్యత తీరిపోదు. నిరంతరం తమ పిల్లల్ని యాజమాన్య తీరును పర్యవేక్షిస్తూనే ఉండాలని,తేడా వస్తే ప్రశ్నించాలని,అప్పుడు మాత్రమేయాజమాన్యాలలో జవాబు దారి తనం పెరుగుతుందని, ఆశించిన ఫలితాలూ వస్తాయని అన్నారు. ఇలాంటి కళాశాలలో ఆట స్థలాలు ఉండవు ఆటలు ఉండవు.బయట చెట్ల కింద సేద తీరే స్వేచ్ఛ ఉండదుమనసును ఉల్లాసపరిచే కార్యక్రమాలు ఉండవు.ఇవన్నీ ఉంటేనే మన మెదడు రెట్టింపు వేగంతో పని చేస్తుంది , చదివింది అర్థమైతది , ఎక్కువ కాలం గుర్తుంటదనే విషయం యాజమాన్యాలు మరిచాయన్నారుఇంత జరుగుతున్నా ప్రభుత్వం తనకి ఏమీ తెలియదు అన్నట్లుగా నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తూ ఉంది .అదే దారిలో విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు కూడా.దీని వెనకాల ఉన్న రహస్యం ఏంటో అందరికీ తెలుసు.ఇకనైనా ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి తక్షణమే స్పందించి ఆ కళాశాలలపై చర్య తీసుకోవడమే కాకుండా నిరంతర పర్యవేక్షణ కూడా కొనసాగించాలి . ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలే తప్ప కార్పొరేట్ సంస్థల కోసం పని చేయొద్దని హితువు పలికారు.



# భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత దళిత కుటుంబ సభ్యులు

దామెర, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):

తమకు చెందిన భూమిని ఆక్రమిస్తూ, తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ ఓ కుటుంబం తమ గోడును వెళ్లబోసుకున్న ఘటన హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం .. ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన చిలువేరు బిక్షపతి కి సర్వే నెంబర్ 255/1 నందు 2.04 గుంటల భూమిని ప్రభుత్వం అసైన్డ్ పట్టా ద్వారా అందించింది. ఇట్టి భూమిలో ఎన్నో ఏండ్లుగా వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇదే సర్వే నెంబర్ లో బండారి సుజాత 2019 లో అక్రమంగా తన భర్త వెంకటేశ్వర్లు పేరిట 0.39 గుంటల భూమిని అక్రమంగా రికార్డుల్లోకి చేర్చుకుందని బిక్షపతి తెలుపుతూ.. అట్టి రికార్డుతో పాసు బుక్కును పొంది మొత్తం భూమిని విక్రయించిందన్నారు. 2018 లో వెంకటేశ్వర్లు మరణించగా 2019 లో అధికారులు పాసు బుక్కులు ఎలా ఇచ్చారో తమకు తెలియదన్నారు. తనకు చెందిన 2.04 భూమిలో సుజాత భూమి ఉందంటూ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి సాగు చేయటానికి ప్రయత్నిస్తున్నదన్నారు. రెండు రోజుల క్రితం అడ్డుకునే క్రమంలో సుజాతతో పాటు మరో ఇద్దరు దాడి చేయగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. సుజాతకు భూమి లేదని తన భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నదని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.



# మున్సిపాలిటీలో గాంధీ జయంతి వేడుకలు

నర్సంపేట:ప్రజాజ్యోతి

నర్సంపేట మున్సిపాలిటీలోని గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని పూలమాలలు వేయడం జరిగినది. తదుపరి స్వచ్ఛత హి సేవ లో భాగంగా శ్రమదానంలో మున్సిపాలిటీ తోటి సిబ్బంది కలసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఇటీవల భారీ వర్షాలకు వచ్చిన వరద కు అప్పుడు అక్కడ శానిటేషన్ కొందరు సిబ్బందిని పంపడం జరిగింది. వారు వారి వారి విధులను సక్రమంగా నిర్వహించడంజరిగింది. బుధవారం స్వచ్ఛత హి సేవలో భాగంగా వారిని ఘనంగా మున్సిపల్ చైర్ పర్సన్ సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఏఈ, శానిటేషన్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు పనుల్లో వేగం పెంచండి

– బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



వరంగల్ సిటీ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):

బతుకమ్మలను నిమజ్జనం చేయుటకు గాను చెరువులలో గొర్రెపుడెక్కల తొలగింపు పనుల్లో వేగం పెంచాలని జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సంబంధిత వింగ్ అధికారులతో సద్దుల బతుకమ్మ, దసరా ఏర్పాట్ల పురోగతిపై అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16 ప్రధాన చెరువులలో కొనసాగుతున్న గొర్రెపుడెక్క పనులు అక్టోబర్ 4వ తేదీలోగా పూర్తి కావాలని ఆదేశించారు. అదేవిధంగా నేటి నుండి బతుకమ్మ పెత్ర అమావాస్య ప్రారంభమైనందున బతుకమ్మ ఆడే ప్రదేశాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య నిర్వహణ, శుభ్రం చేయడంతో పాటు ఫాగింగ్, బ్లీచింగ్ సానిటేషన్ సిబ్బంది నిర్వహించేలా సానిటరీ సూపర్వైజర్లు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈఈ లు మహేందర్, శ్రీనివాస్, ఉప కమిషనర్ రవీందర్, డి ఈ రవి కిరణ్, టాక్సేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, శానిటరీ సూపర్వైజర్లు , భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



వెంకటాపురం అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం మహాత్మగాంధీ155 వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,రాజకీయ పార్టీలు గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వెంకటాపురం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య,వేప చెట్టు సెంటర్లో ఉన్న జాతిపిత విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నా జీవితమే సందేశం అని చాటిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు.అహింసా మార్గంలో పయనించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడని,బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని అన్నారు.మహాత్మా గాంధీ చేపట్టిన అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిందని,గాంధీజీ స్ఫూర్తి కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా నిలిచిందని అన్నారు.మార్టిన్ లూథర్ కింగ్,నెల్సన్ మండేలా వంటి మహా నాయకులు గాంధీ సిద్ధాంతాలను పాటిస్తూ,తమ దేశాల్లో అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు.గాంధీ ఆశయాలు,ఆలోచనలు ప్రపంచమంతా శాంతి,సౌభ్రాతృత్వాలకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది,ఆర్యవైశ్య సంఘం నాయకులు,మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



కేసముద్రం ,అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని బుధవారం గాంధీ జయంతి వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గాంధీ సెంటర్లోని గాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మర్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వోలం రమేష్, సిహెచ్ వసంతరావు, ఎండి అయబ్ ఖాన్, యాదగిరి,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ, మాజి ఎంపీటీసీ బలు,మల్సూర్,దామరకొండ ప్రవీణ్,చిలువేరు సమ్మయ్య గౌడ్, బాలు,తరాల సుధాకర్, పూలపాకనాగరాజు,చెడుపల్లి ఎలేందర్, ఎండి తాజుద్దీన్, రషీద్ ఖాన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకూలరాంబాబు,సరయ్య,సేవల్, బన్నిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్, ఎండీసమీర్,అరుణ్,బాధ్య,ఉప్పునుంతల శ్రీను, మామిడిచెట్టు మల్లయ్య, బాల,మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్,పిల్లి రమేష్,బానోత్ వెంకన్న,ఆగి చిన్న వెంకన్న, కిరణ్,ఎండి.నూరోద్దీన్,బాల్మోహన్,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ రెడ్డి ని పరామర్శించిన రేవంత్ రెడ్డి



మరిపెడ,అక్టోబర్02 (ప్రజా జ్యోతి)

మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఇటీవల గుండెపోటు కు గురైన విషయం తెలిసిందే. హైదరాబాద్ లో చికిత్సపొందుతున్న నూకల నరేష్ రెడ్డిని బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించి, నరేష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని ఆయన కుమారుడు అభినవ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. వారికుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. నరేష్ రెడ్డి త్వరలోనే కోలుకుని ప్రజా సేవలో పాల్గొంటారని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ

నర్సంపేట:ప్రజాజ్యోతి

నర్సంపేట పట్టణం లో గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలకాంటి విజయ్ పాల్గొనిమాట్లాడుతూ.భారతదేశాన్ని 150 సంవత్సరాలకు పైగా పరిపాలించిన బ్రిటిష్ వారిని సత్యం అహింస సత్యాగ్రహం అనే నినాదాలతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపించి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించి స్వతంత్రం తీసుకొచ్చిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.మహాత్మా గాంధీ చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు ఆదర్శమని ప్రపంచం భారతదేశాన్ని శాంతియుత దేశంగా చూడడానికి కారణం మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా విధానమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి నర్సంపేట పట్టణ మాజీ సర్పంచ్, రజనీ భారతి కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మసూద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ



మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ సీనియర్ నాయకులు బాబురావు మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి నాడెం నాగేశ్ దూడల సాంబయ్య బీరం భాస్కర్ రెడ్డి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు వేల్పుల శ్రీలత గద్ద జ్యోతి ఉపాధ్యక్షురాలు సునీత, దేశి లక్ష్మి, హనుమకొండ ఆనంద్, సాయి పటేల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉత్తంకుమార్ మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాది కల్పిస్తాం ఈ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకుంటాం

– విద్యా హెర్బల్ ప్రైవేటు లిమిటెడ్ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్యాం ప్రసాద్

మరిపెడ,అక్టోబర్02 (ప్రజా జ్యోతి)

నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలతో పాటు మరిపెడ అభివృద్ధిలో పాలు పంచుకుంటాం అనివిద్యా హెర్బల్ ప్రైవేటు లిమిటెడ్ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్యాం ప్రసాద్ అని అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న విద్య హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం బుధవారం సిఎస్ఆర్ ప్రోగ్రాం క్రింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్ యుగంధర్ రెడ్డి మండల అధ్యక్షులు రఘువీరారెడ్డి మరిపెడ తాసిల్దార్ సైదులు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యా హెర్బ ప్రవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ పిలుపుమేరకు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన 450 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశామని స్థానిక పాఠశాలలో పోడియం నిర్మించి ఇచ్చామని ఇప్పుడు 30 మంది మహిళలకు వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని అంతేకాకుండా భవిష్యత్తులో స్థానిక రైతులకు చేయూతను అందిస్తామని



ఇంకా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మరిపెడ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ యుగేందర్ రెడ్డి మండల ప్రెసిడెంట్ రఘువీరారెడ్డి, నరసింహారెడ్డి తాసిల్దార్ సైదులు, కంపెనీ మేనేజర్ రాజేష్, హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, వసంత్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

–సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆత్మకూరు, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గు గ్రామంలో నేషనల్ హై వే పై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో జాతీయ రహదారిపై ఉన్న గ్రామాల్లో ఎంతో కళ వచ్చిందన్నారు. నియోజక వర్గంలో ఆత్మకూరు మండలం ఎంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, మార్క రజినీకర్, మార్క సుమలత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దం సాంబయ్య, బోరిగాం



స్వామి, ఎలక్ట్రిసిటీ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఎంగిలిపూల బతుకమ్మ'





- తీరొక్క పూలతో పూజలు
- బతుకమ్మ పాటలతో బతుకమ్మ ఆడిన ఆడబిడ్డలు
- ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

బతుకమ్మ 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బుధవారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. వరంగల్ నగర వ్యాప్తంగా పలు కాలనీల్లో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ0, 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. ఆయా ప్రాంతాలలోని దేవాలయాల్లో, బతుకమ్మ ఆట స్థలాల్లో స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొని బతుకమ్మ ఆడారు. డీజే పాటలతో మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల నడుమ మహిళలంతా ఆనందోత్సాహాలతో తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. రంగశాయిపేటలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పెళ్లిరోజు బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని ఆడబిడ్డలతో కలిసి బతుకమ్మ ఆడారు. స్థానిక మేర వాడ శివాలయం, మహంకాళి దేవాలయ మైదానం, తెలంగాణ కాలనీ, విశ్వనాథ కాలనీ తదితర ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మ వేడుకలకు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.

# మహిళా శక్తి క్యాంటీన్ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)**

మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో మహిళా శక్తి క్యాంటీన్ ను మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. నంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదపడతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, డిపిఓ నారాయణ రావు,మహాదేవపూర్ కాటారం మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కే వీల్స్ దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

**దేవరుప్పుల అక్టోబర్ 2, (ప్రజాజ్యోతి):-**

దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన భీమేష్ అనే రైతుకు చెందిన ట్రాక్టర్ కేవీ వీల్స్ ను గుర్తు తెలియని దుండగులు అపహరించారని బాధిత రైతు భీమేష్ గత నెల 21న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం గొల్లపల్లి క్రాస్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా వాటిని అమ్మేందుకు తీగల సురేష్ అనే వ్యక్తి తీసుకెళ్తుండగా అతన్ని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సృజన్ తెలిపారు.



# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ అహింస యుతముగా మహాత్మా గాంధీ సాధించిన స్వాతంత్రోద్యమ ఫలితాల ద్వారానే మనమందరం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని కొనియాడారు. అదేవిధంగా అందరూ మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని తన అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు ,సహాధ్యక్షులు హేమ నాయక్, జిల్లా బాధ్యులు సత్యనారాయణ, చిరంజీవి ,సందీప్, నాగేశ్వరరావు, భాను ప్రకాష్ తదితర జిల్లా సంఘ నాయకులు పాల్గొన్నారు.ద

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

-పూలనే పూజించి.. ప్రకృతిని ఆరాధించే ..పూల పండుగ బతుకమ్మ వేడుక..



**కేసముద్రం, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో'.. 'బంగారు బతుకమ్మ ఉయ్యాలో'.. అంటూ మండల కేంద్రంలోని రామాలయంలో కల్వల, నారాయణపురం, ఉప్పరపల్లి, అర్పణ పల్లి మరియు కేసముద్రం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు వేడుకల్లో భాగంగా తంగేడు ,గునుగు, బంతి పట్నం బంతి, తామర పువ్వు, గుమ్మడి పువ్వు, తీరొక్క పూలతో బతుకమ్మలను ఆడపడుచులు అందంగా అలంకరించారు. ఆయా గ్రామాలలో మహిళలు ఒకచోట చేరి ఒక్కేసి పోవేసి చందమామ.. ఒక్క జాములాయ సందమామ.. అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం- ఒకే కార్డు

- తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు
- జిల్లా కలెక్టర్ సత్య శారద

**వరంగల్ సిటీ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

ఒకే రాష్ట్రం- ఒకే కార్డు అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళ్ళుటకు తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించుటకు మార్గదర్శకాలను ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో అక్టోబర్ 3 నుండి 7 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలెట్ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి పాల్గొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు మార్గదర్శకాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీఓలు, తహసీల్దార్లు,



అంగన్ వాడీలు, ఆశ కార్యకర్తలు, పంచాయితీ సెక్రటరీల పాత్ర చాలా కీలకం అని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ



**గంగారం అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి)**

గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం కోదండ రామాలయంలో ఎంగిలిపూల బతుకమ్మ ఘనంగా బుధవారం నాడు నిర్వహించారు ప్రతి గ్రామ గ్రామాన ఆడపడుచులు పూలను పూజించి,ప్రకృతిని దేవతగా ఆరాధించే మన సంస్కృతి, సాంప్రదాయ పండుగ బతుకమ్మ ఆడపడుచులు తీరొక్క పూలతో కన్నుల పండుగగా చేసుకొనే గొప్ప పండగ మన బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ సంతోషంగా జరుపుకునే పండుగ ఆకాంక్షిస్తున్నా. పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ. పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో ఆడపడుచులందరూ జరుపుకుంటారు

## టూ వీలర్స్ మెకానిక్ లకు ఐడెంటి కార్డులు అందజేసిన ఎమ్మెల్యే



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 2.**

బుధవారం రోజున సాయంత్రం భూపాలపల్లి పట్టణంలోని జవహర్ నగర్ ఏరియాలో భూపాలపల్లి టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్స్ లకు ఎమ్మెల్యే ఐడెంటిటీ కార్డులను అందజేశారు. అనంతరం టూ వీలర్స్ కు సంబంధించిన నూతన ధరల పట్టికను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, సాంబమూర్తి మరి అధిక సంఖ్యలో మెకానికులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన గ్రామస్థులు

**ఇనుగుర్తి అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

మండలంలోని లాలుతండ గ్రామంలో ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన గండు వినోద్ కుమార్ ను లాలుతండ గ్రామస్థులు సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఉప ఉపసర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ లాలుతండ గ్రామ అభివృద్ధిలో వినోద్ కుమార్ సేవలు మరువలేమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సారిక, మాజీ సర్పంచ్ రామన్న,మాజీ ఎంపీటీసీ భూక్య భద్రమ్మ మీటు నాయక్,మాజీ వార్డ్ సభ్యులు సంతోష్ తో పాటు వెంకన్న,దేవెందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు రోడ్ ప్రమాదంలో గాయపడిన బాధితుడికి పరామర్శ



**ఏటూరు నాగారం, అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి).**

పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొండపల్లి రాములు గారి కుమారుడు రాజన్న గారు బైక్ పై వెళ్తుండగా చిన్నబోయినపెల్లి గ్రామం దగ్గర అడవి పంది ఎదురుగా వచ్చి తగలడంతో రోడ్ ప్రమాదం జరిగి గాయపడంతో,హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు...ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,తూర్పటి కుమారస్వామి,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అహింసా మార్గంలో నడిచిన మహనీయుడు



**చిట్యాల( ప్రజా జ్యోతి) అక్టోబర్ 2,**

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి అహింసా మార్గాన్ని ఎంచుకొని పోరాటాలు చేసిన మహనీయుడు గాంధీజీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. 155 వ మహాత్మా గాంధీ జయంతి ని మండల అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఐ%శ్రీ% భారతదేశాన్ని దాస్య సంకెలను తెంపి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి అహింస పద్ధతులో అనేక పోరాటాలు చేసి దేశ స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. అనంతరం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి దొడ్డి కిష్టయ్య గడ్డం కొమురయ్య బుర్ర లక్ష్మణ్ గౌడ్ అల్లం కొండ కుమార్ మార్కెట్ డైరెక్టర్ మెరుగు లక్ష్మి మండల కో ఆప్షన్ సభ్యులు నుండి రాజమహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 2,**

155 వ మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ యందు ఎస్సై శాఖ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు కార్యక్రమంలో సిబ్బంది ఏఎస్ఐ సామి రెడ్డి పి ఎస్ ఐ మహేష్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ యాకయ్య సురేందర్ మహిళా కానిస్టేబుల్ కోమల మమత చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 2,**



మహాత్మా గాంధీ తన జీవితాన్ని దేశం కోసం త్యాగం బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు అహింస మార్గంలో ఉద్యమాలను చేసి ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని అన్నారు గాంధీజీని ఆదర్శంగా తీసుకొని అహింసా మార్గం నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య రాఘవరెడ్డి గోపకం రాజు అశోక్ ఏం సారపు ప్రభాకర్ తలాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**టేకుమట్లఅక్టోబర్ 02 ప్రజాజ్యోతిన్యూస్**

మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతిగౌడ్ ఆధ్వర్యంలోజాతిపిత మహాత్మాగాంధీ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడుకోటగిరిసతీష్ గౌడ్ హాజరై,మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ గాంధీజీ భారత స్వతంత్రఉద్యమంలో శాంతియుతంగాపోరాడినతీరునుగుర్తు చేశారు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిఅహింస మార్గాన్నిఎంచుకొని పోరాటాలుచేసిన మహనీయుడుజాతి పితమహాత్మాగాంధీ అనికొనియాడారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి వైనాల రవీందర్,మండల ప్రధానకార్యదర్శి దసారపు సదానదం.వివర్స్ సెల్ జిల్లాఅధ్యక్షుడు ఆడెపుసంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుబండ శ్రీకాంత్,కోశాధికారి కిరణ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల నాయకులుదొంతుల శ్రీనివాస్.సంగి రవి,కొయ్యల చిరంజీవి,ఎలబోయిన రాజేందర్,పోలుదాసరి రాజేశం,శ్రీను,వంగ నరేష్,సంపత్ రావు,శ్రీకాంత్,ఓదెలు,పండుగ శ్రీనివాస్.మండల యూత్అధ్యక్షులు నునేటిరమేష్.కొల్గురిలిఘనంగా గాంధీ జయంతి వేడుకలు.లి టేకుమట్లఅక్టోబర్ 02 ప్రజాజ్యోతిన్యూస్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతిగౌడ్ ఆధ్వర్యంలోజాతిపిత మహాత్మాగాంధీ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడుకోటగిరిసతీష్ గౌడ్ హాజరై,మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ గాంధీజీ భారత స్వతంత్రఉద్యమంలో



శాంతియుతంగాపోరాడినతీరునుగుర్తు చేశారు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిఅహింస మార్గాన్నిఎంచుకొని పోరాటాలుచేసిన మహనీయుడుజాతి పితమహాత్మాగాంధీ అనికొనియాడారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా ప్రధానకార్యదర్శి వైనాల రవీందర్,మండల ప్రధానకార్యదర్శి దసారపు సదానదం.వివర్స్ సెల్ జిల్లాఅధ్యక్షుడు ఆడెపుసంపత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుబండ శ్రీకాంత్,కోశాధికారి శాస్రాలకిరణ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల నాయకులుదొంతుల శ్రీనివాస్.సంగి రవి,కొయ్యల చిరంజీవి,ఎలబోయిన రాజేందర్,పోలుదాసరి రాజేశం,శ్రీను,వంగ నరేష్,సంపత్ రావు,శ్రీకాంత్,ఓదెలు,పండుగ శ్రీనివాస్.మండల యూత్అధ్యక్షులు నునేటిరమేష్.కొల్గురి అనిల్.బొల్లపెల్లి శ్రీకాంత్.నానవేని రాజు.గౌడగానిఅనిల్. రాజు.తదితరులు పాల్గొన్నారు అనిల్.బొల్లపెల్లి శ్రీకాంత్.నానవేని రాజు.గౌడగానిఅనిల్. రాజు.తదితరులు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ

**-ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే**

**-బతుకమ్మ వేడుకల్లో కూడా చైర్మన్ ఇనుగాల**

**ఆత్మకూరు, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):**

ఆడ బిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్ వద్ద వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రకృతి నుంచి లభించిన పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండగ అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ .. ఆడపడుచుల పెద్ద పండుగ బతుకమ్మ అని, వుమ్మడి వరంగల్ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలను సేకరించి



వాటిని అందంగా వలయాకృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీదేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ బతుకమ్మ అన్నారు. ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే వుంది అని,తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మ గౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సంబరాలు

**వరంగల్ తూర్పు అక్టోబర్ 2 ప్రజాజ్యోతి**

రాష్ట్రంలోని ఆడపడుచులకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ బతుకమ్మ పండుగు శుభకాంక్షలు తెలిపారు. సంబరాల్లో భాగంగా తొలిరోజు (ఎంగిలిపూల బతుకమ్మ) వేడుక ను పురస్కరించుకొని వరంగల్ కొత్తవాడ తోట మైదానంలో, దుర్గేశ్వర స్వామి దేవాలయం,శివనగర్, శాఖరాశికుంట లతో పాటు పలు ప్రాంతాల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద లతో కలసి రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, ఆడబిడ్డలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనటం గొప్ప అనుభూతినిచ్చిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉజ్వల తెలంగాణ ఆవిష్కరణ కోసం నిబద్ధతతో పనిచేస్తున్నామని మంత్రి అన్నారు. దేవాదాయ శాఖ



మంత్రిగా రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

## పిడుగుపాటుతో ఇద్దరు మహిళలు మృతి

**-పండగ పూట విషాదం**

**ఆత్మకూరు, అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**



పిడుగుపాటుతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇటుకాల నిర్మల(48), సోలంకి రమ (43), పిడుగుపాటుకు గురై మృతి చెందారు. బుధవారం పత్తి వేరడానికి వెళ్లగా మధ్యాహ్నం కురిసిన వర్షానికి ఉరుములతో కూడిన పిడుగుపాటుకు అక్కడికక్కడే మరణించారు. ఇటుకాల నిర్మల కి ముగ్గురు ఆడ పిల్లలున్నారు. సోలెంక రమకి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. వీరిద్దరి మృతోతో పండగ పూట రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

## షాపింగ్ మాల్ ప్రారంభానికి అనుమతులు ఏవి

**-దరఖాస్తులు చేశారా లేదా...**

**-సంబంధిత అధికారుల పొంతనలేని సమాధానాలు...**

**నర్సంపేట:ప్రజాజ్యోతి**



పట్టణం లోని వరంగల్ రోడ్డు లో ప్రధాన రహదారి పక్కన ప్రస్తుతం నిర్మిస్తున్న ఇంకా నిర్మాణం పూర్తి కానీ భవంతి లో బట్టలు దుకాణాన్ని శుక్ర వారం ప్రారంభోత్సవం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు వినికిడి.అసలు విషయం ఏమిటంటే ఈ షాపింగ్ ఓపెనింగ్ కి ఎటువంటి అనుమతులు లేవట..స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి వ్యాపారానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్,ఇంటి నెంబర్,ఫైర్ స్టేషన్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుండి సంబంధిత అనుమతులు గాని తీసుకోకుండానే అట్టహాసంగా ప్రముఖ యాంకర్ తో ప్రారంభోత్సవం చేసి ఈ దసరా కి లాభాలు గడించాలని యాజమాన్యం ముందు చూపు తో ఈ సాహసానికి పూనుకుందని సమాచారం.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**వరంగల్ తూర్పు అక్టోబర్ 2 ప్రజాజ్యోతి**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 34 డివిజన్లో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి

ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో దిడ్డి సునీత, బేతి ఉమామహేశ్వరి, రాధికా, శిల్ప, అనుముల వాణి, పూర్ణ, అనూష, మంజుల, కోతి స్వరూప, అచ్చ విజయ, రజిత, అనిత, స్వప్న, మరియు కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గం అనుసరణీయం

-వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 02, ప్రజా జ్యోతి.

మహాత్మా గాంధీ సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాలను అనుసరించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ని గాంధీజీ విగ్రహానికి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్రం సాధించి ప్రపంచానికి ఆదర్శంగా గాంధీజీ నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో గాంధీ జయంతి వేడుకలు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 02, ప్రజా జ్యోతి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గాంధీ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర ఉన్నతాధికారులు అధికారులు, ఉద్యోగు లు పాల్గొన్నారు.

# గాంధీ, మాజీ ప్రధాని శాస్త్రిల జయంతి వేడుకలు





-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి.

పరకాల, అక్టోబర్ 02, ప్రజా జ్యోతి.

మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పరకాల పట్టణము లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్ల చిన్ని, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పరకాల ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఏకశిల హైస్కూల్ లో సంస్కృతీ సంప్రదాయలతో బతుకమ్మ పండుగ సంబురాలు

హన్మకొండ, అక్టోబర్02(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర పండుగ అన్ని సాంప్రదాయ పండుగలలో అత్యంత ప్రాధాన్యమైన తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు తొమ్మిది రోజులు జరుపుకుంటారు. బుదవారం నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగకు స్వాగతం పలుకుతూ హన్మకొండలోని కె.యు.సి రోడ్ లోని ఏకశిల హైస్కూల్ లో ఈ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉపాద్యాయినిలు, విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి, ముచ్చటగా ముస్తాబై, బతుకమ్మలు పేర్చి, ఆచారాలు, సాంప్రదాయాలు, పద్దతులు తెలిపేలా బతుకమ్మ పాటలతో, ఆటలతో, కోలాటాలతో సందడి చేశారు. తంగేడు, బంతి, చామంతి, గునుగు, గోరంట వంటి రంగు రంగుల పూలు పేర్చి, మధ్యలో పసుపు గౌరమ్మను పెట్టి, నైవేద్యం పెట్టి, బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడరు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. బంధాలు, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ, ఎన్నో ఔషధ గుణాల కలయిక అయిన పూల పండుగ ప్రకృతిని



పూజించే పండుగని వివరిస్తూ, ఇంత చక్కని అందరూ సమిష్టిగా జరుపుకునే అందమైన, అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ పండుగ తెలంగాణకి గర్వకారణమన్నారు. మహిళలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలాజా రెడ్డి, ఉపాధ్యాయినిలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ..

- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే
- పిడుగు పాటుతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



ఆత్మకూరు, అక్టోబర్ 02, (ప్రజా జ్యోతి):

పిడుగు పడి మృతి చెందిన మృతుల కుటుంబాలను బుధవారం రాత్రి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరామర్శించారు. బుధవారం పిడుగు పడి ఆత్మకూరు మండలం చౌళ్లపల్లి గ్రామానికి చెందిన ఇటుకాల నిర్మల, సోలెంక రమ ఇద్దరు మహిళలు స్పాట్ లోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పండగ పూట గ్రామంలో విషాద ఛాయలు అలుముకోవటంతో ఎమ్మెల్యే తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# దేవరుప్పులలో ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**దేవరుప్పుల అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి):-**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ముఖ్య నాయకులలో ఒకరు, అహింస యొక్క తత్వశాస్త్రం, వ్యూహానికి మార్గదర్శకుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.లాల్ బహదూర్ శాస్త్రి భారతదేశపు రెండవ ప్రధాని, భారత స్వతంత్ర ఉద్యమంలో కీలక సూత్రధారి లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు, జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి , ఆవుల సురంజన్ రెడ్డి, ఓడపల్లి రవి, తోటకూరి పాండు కృష్ణ, సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పులయ్య, బోనగిరి యాకస్వామి, దుద్దుల సత్తయ్య, దౌపాటి రవి, దౌపాటి నర్సయ్య, జక్కుల గంగరాజు, పులిగిల్ల వెంకన్న,




రెడ్డిరాజుల రమేష్, రెగటి సోమన్న, పల్లపు రవి, కడబోయిన వెంకన్న, తోటకూరి వెంకన్న, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు కొంగరి ఉమేష్, ఓడపల్లి పుల్లయ్య, ఉప్పుల ఉప్పలయ్య, గుగులోత్ నరేందర్, కొంగరి నిఖిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్, లోడంగి అశోక్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తిలో మహాత్మాగాంధీ జయంతి

**- పాల్గొని గాంధీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**హన్మకొండ, అక్టోబర్02(ప్రజా జ్యోతి):**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా హసన్ పర్తి బస్టాండ్ ఆవరణంలో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం సైన్యంగా స్వాతంత్ర్య పోరాటానికి దిక్సూచి మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగా పాటిస్తున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెలపల్లి తిరుపతి. 66 డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, జను రవీందర్, ఎల్ఐసి వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, ఆరెల్లి వెంకటస్వామి, పుల్ల రవీందర్, వేల్పుల సంపత్, సాయిని రామరాజు,



తాళ్ల మధు, బిగుళ్ల సురేష్, బండ చంటి రెడ్డి, మట్టెడ సాంబయ్య, కొండమీద సంతోష్, వల్లల గంగాధర్, చందరాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవనగర్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**హన్మకొండ,అక్టోబర్ 2 :**

హన్మకొండలోని మాధవ నగర్ కాలనీలో ఎంగిలి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి కూడలిలో అందరూ ఒకచోట చేరి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా కాలనీలో కాలనీవాసులమంత కలిసి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతిసారి లాగానే ఈసారి కూడా బతుకమ్మ వేడుకల్లో తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి 9వ రోజు సద్దుల బతుకమ్మ రోజున ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను నిమజ్జనం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరాటి నిర్మల, బండి




మాధవి, సునీత, అనిత, లక్ష్మి, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 11కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**- టీజీ ఎన్పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి.అశోక్**

**హన్మకొండ, అక్టోబర్02(ప్రజా జ్యోతి):**

11కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు హసన్పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామం,ఆలియా తండా, మధ్య తండా, దేవన్నపేట తండలు, సుబ్బయ్య పల్లి లలో ఉదయం 10:30 నుండి 12:30 వరకు విద్యుత్ కు అంతరాయం కలగనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ హసన్ పర్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి. అశోక్ తెలిపారు. విద్యుత్ అంతరాయం కలిగే గ్రామాలలోని ప్రజలు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఘనంగా నల్ల నర్సింహులు జయంతి వేడుకలు



**దేవరుప్పుల అక్టోబర్ 2, (ప్రజాజ్యోతి):-**

మండలంలోని కడవెండి గ్రామంలో నల్ల నరసింహులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు వారి స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దొరలు దేశముఖ్ పెత్తందార్ల భూస్వాములను గడగడలాడించిన ఘనుడు నల్ల నరసింహులు అని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.జనగామ, ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రాంత ప్రజలలో పోరాట స్ఫూర్తిని నింపి దాని నలువైపుల ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన శక్తి, సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపి జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేసిన నిఖర్సయిన కమ్యూనిస్టు కడవెండి ముద్దుబిడ్డ "తెలంగాణ టైగర్" కామ్రేడ్ నల్ల నరసింహులు అని అన్నారు. కార్యక్రమంలో బస్వ మల్లేశం, తాటిపెల్లి మహేష్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులున్నారు.

# జనగామ పట్టణ ఆర్యవైశ్య సంఘం



**జనగామ జిల్లా అక్టోబర్ 02( ప్రజా జ్యోతి ):-**

ప్రధాన కార్యదర్శి శ్రీ గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ రోజు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కృష్ణ కళామందిర్ చౌరస్తా గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకల కార్యక్రమం బ్రహ్మాండంగా జరిగినది. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీకి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్యవైశ్య నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకల జమున చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ పోకల లింగయ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు శ్రీ పజ్జూరి గోపయ్య జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ బిజ్జాల నవీన్ కుమార్ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు శ్రీ మహంకాళి హరి చందర్ గుప్తా ఐ వి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ శరివిరాల ఉపేందర్ ఆర్యవైశ్య నాయకులు శ్రీ బెల్దే శ్రీధర్ శ్రీ అయిత శ్రీనివాస్ శ్రీ బెజగం బిక్షపతి శ్రీ గట్టు అమర్ నాథ్ శ్రీ కొత్తూరు శ్రీకాంత్ శ్రీ గందే వేణు శ్రీ బొగ్గరపు శ్రీను శ్రీ లగిశెట్టి కిషోర్ శ్రీ బిజ్జాల శ్రీనివాస్ శ్రీ గట్టు శ్రీనివాస్ శ్రీ శివరామకృష్ణ శ్రీ దారం అశోక్ శ్రీ రామిని శివుడు శ్రీ పోకల వెంకటేశ్వర్లు శ్రీ జైన వెంకటరమణ శ్రీ ముప్పారపు రాములు శ్రీ లగిశెట్టి వీర్ లింగం

# అట్టహాసంగా తాళ్లూరి గంగాధర్ జన్మదిన వేడుకలు



**డోర్నకల్ సెప్టెంబర్ 2 (ప్రజా జ్యోతి) :**

మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామ శివారులో ఉన్న స్వర్గీయ తాళ్లూరు బాబు విగ్రహం వద్ద తాళ్లూరు బాబు తనయుడు గంగాధర్ పుట్టిన రోజు వేడుకలను అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా ములకలపల్లి సంకీసా తోడేళ్ళగూడెం చిలుకోడు గ్రామాలలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.తమ అభిమాన నాయకుడు తాళ్లూరి గంగాధర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.తాళ్లూరి రామయ్య, తాళ్లూరి హనుమ,శ్రీలం శ్రీనివాస్,ఎడమ కంటి రవి, మాజీ సర్పంచ్ రాంప్రసాద్, వంకలపాటి రామారావు, పిట్టల సురేష్, వెంకట్, సురేష్, శెట్టి హరేందర్,దబ్బా శ్రీనివాస్,పులి రాజు, పాష,సంపత్, వంశీ, జాని,శ్రీధర్, డిటిపి మహేష్, అనంతుల ఉపేందర్ గౌడ్, బత్తుల రాజు, మిర్యాల వీరన్న, అవనిగంటి సతీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా 'ఎంగిలిపూల బతుకమ్మ'

**- హాజరైన మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో ఎంగిలిపూల బతుకమ్మ తొలిరోజు ఉత్సవాలను మేరవాడ శివాలయం వద్ద బుధవారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో సుందరంగా అలంకరించిన బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పూజించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడి సంబరాలు జరుపుకున్నారు. శివాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, శివాలయం అభివృద్ధి కమిటీ వారితో కలిసి బతుకమ్మ ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ మరియు దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మరియు నగర మేయర్ గుండు సుధారాణి హాజరయ్యారు. స్థానిక కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ ముఖ్య అతిథులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, ఖిలా వరంగల్ పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, డివిజన్ అధ్యక్షుడు ఏలుగు సాంబేషం, ముత్తినేని రామ్మూర్తి, దామరకొండ కరుణాకర్, బషీర్, ఆవునూరి కుమారస్వామి, రవి, పూసల కిరణ్, పాల రంజిత్, బొలుగొడ్డు అనిల్, విలాసాగరం శీను, మహిళ నాయకురాల్లు చిట్ల హేమలత, వనం లావణ్య, సోమ లక్ష్మి మరియు అధిక సంఖ్యలో మహిళలు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన "బతుకమ్మ వేడుకలు"

**- ఆటపాటలతో మార్మోగిన నగరం**

**- చారిత్రక రుద్రేశ్వరాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు**

**- తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహణ**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్02(ప్రజా జ్యోతి):**

పూలనే దేవతగా భావించి కొలిచే గొప్ప సంస్కృతి తెలంగాణకే సొంతం అలాంటి సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ చారిత్రకమైన ఓరుగల్లు నగరంలో వాడవాడనా బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై 9 రోజులపాటు వివిధ రూపాలలో పూజలు అందుకొని సద్దుల బతుకమ్మతో తొమ్మిదో రోజున వైభవంగా మహిళల ఆట పాటలతో కులహాల మధ్య ముగుస్తుంది. ముఖ్యంగా నగరంలోని చారిత్రకమైన దేవాలయం రుద్దేశ్వరాలయంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రతి ఏటా నిర్వహిస్తారు దానిలో భాగంగా ఈ సంవత్సరం సైతం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేలా వైభవపేతంగా నిర్వహించారు. హనుమకొండ నగరంతో పాటు జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మండలాలలోని గ్రామాలలో సైతం బతుకమ్మ వేడుకలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో నిర్వహించుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో పలువురు ప్రముఖ మహిళా ప్రజా ప్రతినిధులు సైతం పాల్గొని ఆడి పాడారు. ముఖ్యంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య తన నివాసంలో బతుకమ్మను అందంగా పేర్చి బతుకమ్మ చరిత్రను తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నేటి యువతకు తెలిపేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కూతురు గోదా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను మహిళలతో కలిసి ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్ల జ్యోతి హనుమకొండలోని తన నివాసంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని ప్రపంచంలో ఎక్కడ కూడా పూలను దేవతగా కొలిచే సంస్కృతి లేదని అది కేవలం తెలంగాణకు మాత్రమే సొంతమని అన్నారు.



-నాయిని నీలిమారెడ్డి







-చల్లా జ్యోతి



-కడియం కావ్య





-కడియం కావ్య ఎంపీ